


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 4 అక్టోబర్ 2025 12 పేజీలు


# ఘనంగా విజయదశమి వేడుకలు



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తి, శ్రద్ధలతో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లో, వీధులలో షమీచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై విజయవంతం చేశారు.సాయంత్రం వేళ రావణ సంహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉరువాడలలో జరిగిన రామలీల కార్యక్రమంలో చిన్నా - పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రజలతో నిండిన వేదికలో రాముడి చేత రావణ సంహారం ఘనంగా నిర్వహించగా, ఆకాశాన్ని చీల్చిన పటాకుల వెలుగులు వేడుకలకు మరింత అందాన్ని చేకూర్చాయి.

(వివరాలు లోపలి పేజిల్లో)


















# స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారేనా.?

సూర్య కోనరావుపేట



స్థానిక సంస్థల రిజర్వేషన్ల అంశం హైకోర్టులో ఉన్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లలో అనుకూలంగా ఉన్న స్థానాలు ఎక్కడ మారుతాయోనని, జిల్లా, మండల పరిషత్, పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలను కుంటున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్లపై హైకోర్టులో ఈనెల 8న వాదనలు ఉండగా, మరుసటి రోజు నుంచే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. అధికార యంత్రాంగం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మొదలు పెట్టేందుకు అంతా సిద్ధం చేసుకుంది.పరిషత్, సర్పంచ్ స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న వారిలో ఇదే చర్చబంతి హైకోర్టులో ఉండడంతో ఏమవుతుందోననే ఉత్కంఠ నెలకొంది.

2లో

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం



- చరిత్ర తిరగరాయబోతున్నాం
- సర్వేల ఆధారంగా గెలుపే ప్రాతిపదికన కార్యకర్తలకు టిక్కెట్లు వస్తాయి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారేనా ?

**సూర్య, కోనరావుపేట**

స్థానిక సంస్థల రిజర్వేషన్లు షెడ్యూల్ విడుదల.. హైకోర్టులో కేసు.. సుప్రీంకోర్టుకు సైతం కేసు వెళ్లనుందనే వార్తల నేపథ్యంలో రిజర్వేషన్లు మారుతాయా? అనే చర్చ అన్ని పార్టీలశ్రేణుల్లో సాగుతోంది. ఎక్కడ చూసినా.. ఏ ఇద్దరు కలిసినా.. ఫోన్లలో మాట్లాడుకున్నా ఇవే సంభాషణలు జరుగుతున్నాయి.ఇక పోటీ చేయాలనుకుంటున్న వారిలో ఈ అంశం ఉత్కంఠను రేపుతోంది.ఈ వ్యవహారం హైకోర్టులో ఉండడం, దీనిపై ఈనెల 8న వాదనలు జరుగనున్న నేపథ్యంలో ప్రతిఒక్కరిలో ఆసక్తి నెలకొంది. పైగా కోర్టు నుంచిఎలాంటి ఆదేశాలు వస్తాయో అనే విషయమై ఆశావహుల్లో ఆందోళన నెలకొనగా.. మరోవైపు మరుసటి రోజు నుంచే ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడు దల, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలు పెట్టేందుకు యంత్రాంగం సిద్ధం అయ్యింది. దీంతో పరిణామాలు ఎలా మారుతాయోనని ముఖ్యంగా ఎన్నికల బరిలో నిలవాలనుకుంటున్న ఆశావహులు పరేషాన్ అవుతున్నారు. ఇదిలా ఉండగా అధికారపార్టీ నేతల్లో నిరాశ ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసి,గత పదేళ్లలో పలు కేసులు ఎదుర్కొన్నప్పటికీ తమకు పోటీ చేసే అవకాశాలు దక్కలేదని పలువురు అధికార పార్టీ నాయకులు గగ్గోలు పెడుతున్నారు.ఎంపీపీ స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎంపీటీసీ స్థానంలో పోటీ చేసేందుకు అనుకూలంగా రిజర్వేషన్లు దక్కకపోవడంతో ఆయా గ్రామాల కీలకనాయకులు నిట్టూరుస్తున్నారు.ఎంపీటీసీ స్థానం అనుకూలంగా వచ్చినప్పటికీ ఎంపీపీ పీఠంపై కూర్చునేందుకు అవకాశాలు లేకపోవడంతో ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మొత్తంమీద షెడ్యూల్ వచ్చినప్పటికీ బంతి హైకోర్టులో ఉన్నందున ఎన్నికల వాతావరణంలో గతానికి భిన్నమైన ప్రత్యేకతనెలకొంది.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం

- చరిత్ర తిరగరాయబోతున్నాం
- కాంగ్రెస్ కు ఎన్నికలు నిర్వహించాలనే సోయే లేదు
- ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారు
- మిమ్ముల్ని గెలిపించుకునే బాధ్యత నాది
- సర్వేల ఆధారంగా గెలుపే ప్రాతిపదికన కార్యకర్తలకు టిక్కెట్లు వస్తాయి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో ఈఎన్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం ఖాయమని నమ్మకం వ్యక్తం చేశారు."కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై ఈసారి కాషాయ జెండా ఎగరేయ బోతున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. ప్రజలంతా బీజేపీ వైపే చూస్తున్నారు. తాజా-మాజీ సర్పం చులు, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు" అని అన్నారు.అభ్యర్థుల ఎంపిక విషయమై ఆయన మాట్లాడుతూ"సర్వేలు ఆధారంగా గెలుపే ప్రాతిప దికన టిక్కెట్లు ఇస్తాం. టిక్కెట్లు రాకపోయినా బాధపడొద్దు. పార్టీ పదవులు, అన్ని రకాల సహా యం అందిస్తాం. కానీ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే అది కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు."లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలుస్తారు. ఇది బీజేపీ చరిత్ర సృష్టించే సమయం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి సత్యనారాయణ, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.




# సెంటినరీ కాలనీలో అట్టహాసంగా దసరా రాంలీల

## - వేలాది మంది మధ్య రావణసురుడి భారీ కటౌట్ పేల్చివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో గురువారం రాత్రి అట్టహాసంగా దసరా ఉత్సవాలు జరిగాయి. రాంలీలా సందర్భంగా స్టేడియంలో టపాకాయలు, బాంబులతో అమర్చిన రావణాసురుని పది తలల భారీ కటౌట్ ను ఏర్పాటు చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్. టి.యు.సి యూనియన్ లు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించగా, సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం రాంలీల కార్యక్రమం కు సహకారం అందించారు. ఈ కార్యక్రమం ను వీక్షించడానికి సెంటినరీ కాలనీ, రత్నాపూర్, పన్నూరు, కలవచర్ల, నాగపల్లి,బేగంపేట, లద్నాపూర్, ఆదివారం పేట, బుధవారంపేట, రాజాపూర్, ములకలపల్లి తో సహా పలు గ్రామాల నుంచి భారీగా సింగరేణి ఉద్యోగులు గ్రామస్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు-అలివేణి,అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు-వెంకటలక్ష్మీలు ప్రారంభించారు. బాంబులు, టపాకాయలు మోతల మధ్య రావణాసురుని భారీ కటౌను పేల్చివేశారు. ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో వేలాదిమంది తమ సెల్ ఫోన్లలో ఈ దృశ్యాలను బంధీ చేస్తూ, కేరింతలు కొడుతూ, ఆనందోత్సవాల మధ్య దసరా నిర్వహించుకున్నారు.జమ్మి ఆకు ఒకరి చేతిలో ఒకరు పెట్టుకుంటూ ఆలింగనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఐ.ఎన్.టి.యు.సి నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, జూపాక రామచందర్, ఎమ్.ఆర్.సి రెడ్డి, బత్తుల రమేష్,సత్రం సమ్మయ్య, సందేల కుమార్, పీవీ గౌడ్, పెద్ది సమ్మయ్య, మర్రి.ఓదెలు, డీ.టీ.రావు, మంగయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా మంథని సీఐ బొల్లంపల్లి



రాజు, రామగిరి ఎస్.ఐ టి.శ్రీనివాస్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి స్వాతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ, శాస్త్రి ల జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



జాతిపిత మహాత్మా గాంధీ, ఉక్కు మనిషి లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయ కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయులు దేశానికి దేశ స్వాతంత్రం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. వారి ఆశయాల సాధన కోసం నేటి యువతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు సారయ్య, శశిధర్, ప్రభాకర్, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జమాతే హైలధిస్ నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని జమాతే హైలధిస్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎండి. చాంద్ పాషా, కార్యదర్శిగా అక్బర్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండి. జాఫర్, ఎండి. హైమద్, సహాయ కార్యద ర్శిలుగా యూసఫ్, ఇస్మాయిల్, కోశాధికారిగా రాజ్ మహమ్మద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నేడు హుజురాబాద్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**సూర్య, హుజురాబాద్**

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ నెల 4వ తేది శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై స్థానిక సంస్థల ఎన్నికల లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి అభ్యర్థుల ఎంపిక పైన కార్యకర్తలతో చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశానికి మండలంలోని పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి వెంకట్ పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నేత గాలి రాకేష్‌ను శుక్రవారం సామాజికవేత్త సబ్బని వెంకట్ సందర్శించి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరు, ఆరోగ్య పరిస్థితి గురించి వివరించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండనే

**- ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి**

**- బోయినిపల్లి బిఆర్ఎస్ జడ్పీటీసీని, ఎంపీపీని గెలిపించి కేటీఆర్‌కు కానుకగా ఇద్దాం**

**- సుంకె రవిశంకర్ మాజీ శాసన సభ్యులు**

**సూర్య బోయినపల్లి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, దీనిని ఎన్నికల్లో చూపించేలా కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. సిరిసిల్ల జిల్లా తెలంగాణా భవన్ లో చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండల ముఖ్య కార్యకర్తల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. రైతులు, మహిళా రైతులు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడుతున్నారని, కొన్నిచోట్ల చెప్పులు కూడా క్యూలో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ రైతుల అవసరాలకు తగినంత యూరియా, అందించకుండా వారి గురించి ముఖ్యమంత్రి, మంత్రులు అవహేళనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.రైతు రుణ మాఫీ, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, రూ.4 వేల పింఛన్లు, ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణ లక్ష్మికి తులం బంగారం తదితర ఎన్నికల



హామీలను నెరవేర్చకుండా ఇప్పటికీ ప్రజలను మభ్యపెడుతున్నాడని దుయ్యబట్టారు.

**- హామీలు నెరవేర్చలేక నిందలు**

**తోట ఆగయ్య, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిందలు వేస్తూ రేవంత్ సర్కారు కాలం వెళ్లబుచ్చుతోందని,రేవంత్ సర్కారు డైవర్షన్ పాలిటిక్స్‌తో రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందని ఆరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ప్రతిపక్షాలను బెదిరిస్తూ, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ అధికార పార్టీ నేతలు వేధిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇరత రాష్ట్రాల్లో తిరుగుతూ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

యూరియా కోసం రైతన్నలు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు పెంచుతామన్న హామీని గాలికొదిలేశారని దుయ్యబట్టారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇప్పటికీ డ్రామాలాడుతోందని ధ్వజమెత్తారు.స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించి కేసీఆర్‌ను మరో సారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. ఇందుకోసం ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం సాధించేందుకు చొప్పదండి నియోజకవర్గ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తెచ్చేలా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా 420 హామీలను, ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక పోయిందని విమర్శించారు.ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపైనే ఉందని అన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు


**సూర్య కరీంనగర్**



గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఆ సంఘ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలోని పదవ తరగతి,ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన గౌడ మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించాలని తీర్మానించడం జరిగింది.ఈ గోపా ప్రతిభా పురస్కారాలకు పదవ తరగతిలో 550 మార్కులు, ఆ పైన సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో 950 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులు అర్హులని సంఘం బాధ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ ఆఫీశియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యాలయం H. No.7-2-201/1 మంకమ్మ తోట, కరీంనగర్ వద్ద 15 అక్టోబర్ 2025 లోపు నేరుగా వారి పేరు నమోదు చేసుకోవచ్చని లేదా పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపవచ్చు అని తెలిపారు. వివరాలకు 9440536456, 9989455524, 7702228738 సంప్రదించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం గౌడ్ కోశాధికారి పరకాల మురళి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గౌరవ సలహాదారులు పార్వతి నర్సయ్య గౌడ్, నేరెళ్ల అంకూస్ గౌడ్, జిల్లా బాధ్యులు దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గుండ మల్లయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దూలం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

**సూర్య బోయినపల్లి**



మండలంలో దసరా ఉత్సవాలతో పాటు దుర్గామాత నిమజ్జన శోభా యాత్ర బోయినపల్లి తడగొండ గ్రామాలలో కన్నుల పండుగగా నిర్వహించారు. దుర్గా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు దుర్గమ్మ కొలుపు కుంకుమ పూజలు అన్నదానాలు అభిషేకాలు మాల ధరించి భవానిలు అమ్మవారిని ఘనంగా పూజించారు. తడగొండలో శ్రీ దుర్గా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ప్రతి సంవత్సరం దసరా తరువాత నిమజ్జన కార్యక్రమం కమిటీ ఏర్పాటు చేసింది. ఆనవాయితీ ప్రకారం శుక్రవారం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

## రాంలీలని రాజకీయం చేసిన ఎమ్మెల్యే గంగుల

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో మార్కెఫెడ్ గ్రౌండ్లో ప్రభుత్వ సహకారంతో నిర్వహించే రాంలీలా కార్యక్రమం ప్రజలందరికి ఆహ్లాదాన్ని పంచే వేడుక. దసరా రోజున నిర్వాహకులు ప్రకటించిన సమయానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, నాయకులు, పోలీసులు, ఇతర అధికారులు భక్తుల సమక్షంలో జమ్మి పూజ నిర్వహించారు కానీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనుచరులు అని చెప్పుకునే కొంతమంది బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పూజా కార్యక్రమాన్ని అంతరాయపరుస్తూ భక్తులను భయాందోళనలకు గురిచేసేలా వ్యవహరించడం సిగ్గు చేటు అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. తప్పు చేసి కార్యక్రమానికి అంతరాయం కలిగించిన వారిని మందలించకుండా కార్యక్రమానికి ఆలస్యంగా చేరుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పోలీస్ లపైనే దురుసుగా ప్రవర్తించడం తప్పుచేసిన తన అనుచరులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ అధికారులపై బెదిరింపు ధోరణిలో వ్యవహరించడం సబబు కాదు అని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక మంత్రి వర్యులైన పొన్నం ప్రభాకర్‌కి ఇతర నాయకులకు ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇవ్వాలని పత్రికా ముఖంగా హితవు పలికారు.

## విజయదశమితో ప్రతి ఒక్కరికి విజయం చేకూరాలి

**- చల్మెడ లక్ష్మీనరసింహా రావు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గురువారం దసరా సంబరాలు ఘనంగా జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సొంత గ్రామంలో దసరా వేడుకకు హాజరై గ్రామస్తులతో కలిసి దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా డప్పు చప్పుడులతో గ్రామ దేవతలకు ఊరేగింపుగా వెళ్ళి మొక్కులు చెల్లించుకుని, ఆయుధ పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమితో ప్రతి ఒక్కరికి విజయం చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ వేడుకలో కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు అరె మహేందర్, జవ్వాజి అంజయ్య, దేవయ్య, కట్ల బీరయ్య, ఉత్తం శ్రీనివాస్, సింగటి బీరయ్య, ఎదురుగట్ల అంజయ్య, రాజు, బొల్లారం తిరుపతి, సాకాలి బాలయ్య, లక్ష్మీపతి, చారి, శేఖర్, మల్లేశం, నాగరాజు, గణేష్, ఆదర్శ్, రాజు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందంకు సత్కారం

**సూర్య వేములవాడ**



వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు గుడిసె సదానందంను శాలువాతో సన్మానించారు. అనంతరం వేములవాడ ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా జడ్జి నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య తదితరులున్నారు.

## గాంధీ ఆశయాలు ఆచరణీయం

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**సూర్య తిమ్మాపూర్**



జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ఒక్కసారి రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకటి, లింగారెడ్డి, పోలు రాము, రమేష్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం ప్రపంచానికి ఆదర్శం

**- అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ




సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని, సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, ఆర్ఐలు కిరణ్ కుమార్, సైదులు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన దసరా సంబరాలు...

**- మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**సూర్య మెట్‌పల్లి**

డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వివిధ గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. దుర్గా నవరాత్రులలో చివరి రోజు మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మెట్‌పల్లి పట్టణంలోని అతిపురాతన చెన్నకేశవ ఆలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి. అమ్మవారిని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వ్యవసాయ మార్కెట్ వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి జమ్మి గద్దె వద్ద షమీ పూజ నిర్వహించి దసరా ఉత్సవాలను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి పట్టణంలోని కోదండ రామాలయం, అయ్యప్ప దేవాలయం, చెన్నకేశవ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.త్రీ శక్తి ఆలయ నవదుర్గ కమిటీ, లక్ష్మీ నరసింహ



దేవాలయం, బంటుపేట యువసేన, ఫ్రెండ్స్ నవదుర్గ కమిటి, రామ్ సేన టీచర్స్ కాలనీ, మున్నూరు కాపు యువజన సంఘాల సమాఖ్య, పటేల్స్ యూత్,గోల్ హనుమాన్ నవదుర్గా కమిటీ, హనుమాన్ నగర్ కమిటీ, ఉగ్ర సేన, దుబ్బవాడ నవ దుర్గ కమిటి తదితర కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అమ్మవారికి ఘనమైన పూజలు నిర్వహించి నిమజ్జనానికి ర్యాలీగా తరలించారు. పుర వీధుల గుండా వ్యవసాయ మార్కెట్ యార్డులోకి ఊరేగింపుగా తరలివచ్చిన అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో దర్శనం ఇవ్వగా మహిషాసుర దహనం చేశారు. మహిషాసురమర్ధిని కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. దసరా ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చిన ప్రజలకు ప్రత్యేక వేదిక వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, కొమిరెడ్డి కరం చందులు వేరువేరుగా ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## స్వగ్రామంలో అందరితో మమేకమై విజయ దశమి వేడుకల్లో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**సూర్య కోరుట్ల టౌన్**



ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయ దశమి వేడుకల్లో పాల్గొనడానికి జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని తన స్వగ్రామమైన మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి వచ్చారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు కలెక్టర్ అనుదీప్ ను కలిసి జమ్మి ఆకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ యువత సెల్ ఫోన్లు,దురలవాట్లకు బానిసలు కావద్దని చదువు పట్ల దృష్టి పెట్టాలని, చదువే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని ఉద్బోధించారు. గురువారం రాత్రి గ్రామంలో జరిగిన దుర్గా మాత శోభాయాత్ర లో పాల్గొని పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రిటైర్డ్ ఏడీఇ దురిశెట్టి మనోహర్, ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, కొత్తపల్లి రాజారెడ్డి, రాజేందర్, కట్కం నర్సారెడ్డి, మైలారం సురేష్, అజయ్, బాలసాని లక్ష్మీనారాయణ, సురకంటి హనుమాండ్లు, బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుజ్జెరి శ్రీనివాస్, బర్ల మల్లేష్, విష్ణువర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం సర్వఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, గంగమ్మ, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు

**- అందించిన మహనీయుడు గాంధీ**

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన మహనీయుడు గాంధీ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. అక్టోబర్ 2 జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. అనంతరం ఉత్తూరి గంగాధర్ ఆధ్వర్యంలో నిత్య జనగణమన 8వ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా హాజరై జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని, 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు జూట్



బ్యాగులను పంపిణీ చేశారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, నాయకులు క్యాదాసు నాగయ్యా, ధుమాల రాజ్ కుమార్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో దసరా పండుగ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండే షమీ పూజలు, ఆయుధ, వాహన పూజాలు నిర్వహించారు. దుర్గా మాత మండపాల వద్ద మధ్యాహ్నం కలష ఉద్వాసన చేసి అమ్మవారలను ట్రాక్టర్లపై ఆసీనులు గావింపజేసి దీక్షా స్వాములు, భక్తులు వెంట రాగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలోని నవ దుర్గ, సువర్ణదుర్గ, కనకదుర్గ, వనదుర్గ, జయదుర్గ, గాయత్రి దుర్గలతో పాటు సుమారు 40 దుర్గా మాతలను నిమజ్జనం చేశారు. పట్టణంలోని పుర వీధుల గుండా వెళ్లి జంబిగద్దె వద్ద మహిశాసుర వధ ఘట్టం భక్తులు ఆసక్తిగా



తిలకించారు. అనంతరం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ శివార్లలోని ఎస్సారెస్పీ కెనాల్‌లో అమ్మవారలను నిమజ్జనం చేశారు. అనంతరం దీక్షాపరులు మాలా విరమణ చేశారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో సిఐలు, ఎస్ఐలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజారాంపల్లి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- ఏలేటి వారసులు**

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి గ్రామం మొత్తంలో ఏలేటి రాజారెడ్డి వంశీయులు అత్యధిక శాతం భూమిని కలిగి ఉండడంతో గ్రామ అభివృద్ధి కోసం, చాలా చోట్ల భూమిని వితరణ చేశారు అందులో భాగంగానే గ్రామ పంచాయతీ వెనకాల ఉన్న భూమిని గ్రామ అవసరాల కోసం మందోటగా కేటాయించారు. అప్పటినుండి ఆ భూమి సాంకేతికంగా ఏలేటి వంశీయులది అయినప్పటికీ గ్రామస్తులు సమిష్టిగా గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నారు. కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారి నీ అనుకొని ఉండడం మూడు మండలాలకు మధ్యస్థ కేంద్రంగా ఉండడంతో వ్యాపార వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందడంతో రాజరాంపల్లిలో భూముల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా మందోట భూమి విషయంలో జంబి గద్దె నిర్మాణాన్ని గ్రామానికి చెందిన దుర్గామాత భక్తులు విజయదశమిని పురస్కరించుకొని జమ్మిగడ్డ నిర్మాణాన్ని చేపట్టడంతో విషయం తెలుసుకున్న ఏలేటి వారసులు అడ్డుకొని నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని అక్కడ ఎటువంటి నిర్మాణాన్ని చేపట్టవద్దని గ్రామస్తుల నిర్ణయం మేరకు ఏలేటి రాజారెడ్డి వంశీయులు సమిష్టి నిర్ణయం తీసుకునే వరకు అక్కడ ఎలాంటి నిర్ణయం చేపట్టవద్దని సూచించారు. తాము గ్రామ అవసరాలకు నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో కార్యాలయాలకు గాని బస్టాండ్ సంబంధించి ఈ భూమిని కేటాయిస్తామని తెలిపారు. మందోట భూమి విషయాన్నీ రాజకీయం చేయవద్దని తాము ఇప్పటికీ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గ్రామస్థులు అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# ఘనంగా దసరా, జమ్మి వేడుకలు...

## - శోభాయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలో విజయదశమి జమ్మి శమీ వేడుకలను వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ పల్లా మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం నుండి బయలుదేరిన ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు శోభా యాత్రను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఊర చెరువు వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు ప్రత్యేక పూజలు



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన, విజయానికి సంకేతంగా జరుపుకునే ప్రత్యేకమైన పండగ దసరా పండుగని అన్నారు. ఒక అపురూపమైన ఈ దసరా విజయదశమి మనందరి జీవితాలు సుఖ సంతోషాలు నింపాలని ఆ దుర్గామాత కటక్షంలో, ప్రజలందరూ సుఖసంతోషాలతో మంచి పంటలు పండాలని, అలాగే రైతులందరికి పంటల సమృద్ధిగా పండాలని, ఆడబిడ్డలు అందరూ కూడా సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం ఒకరినొకరు జమ్మి పెట్టుకొని అలాయ్ బలాయ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావును ఆలయ చైర్మన్ పల్లా మురళి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ



చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్థానిక నాయకులు కందుకూరి ప్రకాష్ రావు(పెద్దన్న), ముస్త్యాల రవీందర్, పారుపల్లి గుణపతి, అమిరిశెట్టి తిరుపతి, సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ, సాదుల సుగుణాకర్, కొమురవెల్లి భాస్కర్, సామల రాజేంద్ర ప్రసాద్లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా - కమీషనరేట్‌లో ఆయుధ, వాహన పూజలు

**సూర్య-గోదావరిఖని**

విజయ దశమి (దసరా పండుగ) అంటే చెడుపై మంచి సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే పండుగ అని, దుర్గా మాత మహిషాసురునిపై, రాముడు రావణుడిపై సాధించిన విజయాలకు ప్రతీక విజయ దశమి అందరికీ విజయాలు చేకూర్చాలని అంబర్ కిషోర్ ఝా ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం విజయదశమి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్ ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు మరింతగా మెరుగైన పోలీసు సేవలు అందించడంలో అగ్రభాగంలో ఉండాలని దుర్గామాతను కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ కమిషనరేట్ కార్యాలయం లో ఆయుధ పూజ, వాహన పూజ,



అనంతరం దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ ప్రజల మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం, రామగుండం పోలీస్ కమిషనరేట్ స్థాయి మరింత పెరిగేలా పని చేయాలని సూచించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ పూజా కార్యక్రమాల్లో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, సీసీ హరీష్ తోపాటు పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

## - ఏసీపీ జి కృష్ణ యాదవ్ పర్యవేక్షణ - ప్రశాంతంగా ముగిసిన దసరా వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

చెడుపై మంచి విజయం సాధిం చిన సందర్భంగా విజయదశమిన దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం తోపాటు మండలం లోని అన్ని గ్రామాలలో ప్రజలు విజయదశమి (దసరా) పండుగను ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. దసరా సందర్భంగా ఆయుధ, వాహన పూజలు, జమ్మి చెట్టుకు పూజలు చేసి రావణసుర ప్రతిమను దహనం చేశారు. విజయదశమి మరెన్నో విజయాలు కల్పించాలని భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో శమీ, ప్రత్యేక పూజలను చేసారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి బంగారం (జమ్మి ఆకులు) తల్లిదండ్రులకు, అక్కయ్య బావలకు, కుటుంబీకులకు, బంధువులకు, స్నేహితులకు, పెద్దలకు అందించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు పండుగ వేడుకలు జరుపుకున్నారు. సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలతో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, కుల సంఘాల పెద్దలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.










# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## - అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్‌లో దుర్గా దేవి నిమజ్జనం

**సూర్య ఎలిగేడు**



మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో గణేష్ నగర్ శుక్రవారం దేవి తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకొని నిమజ్జనం చేశారు. దుర్గా మాతా భక్తులు తల్లిని అలంకరించి తరలించారు. ఈ కార్యక్రమంలో ముద్రవేణి తిరుపతి, సతీష్, శ్రీకాంత్, పెద్ద కురుమ శేఖర్, ప్రితం సాయి, లింగమూర్తి, ప్రశాంత్, మహేష్, అనిల్, ముద్రవేణి అజయ్, మహిళా భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్‌లలో శుక్రవారం దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా ఇక్కడ నిర్వహించారు. దసరా పండుగ తెల్లవారు రోజున దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ట్రాక్టర్ పై దుర్గాదేవి విగ్రహాన్ని ఉంచి క్వార్టర్ లలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాట నృత్యాలు చేశారు. గోదావరి నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతి రెడ్డి,సంతోష్ యాదవ్, వీరన్న,కొప్పుల రవీందర్ రావు, జక్కుల మనోహర్ రావు, భీముని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నోడి భవితకు అండగా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తమతో చదువుకున్న స్నేహితుడి అకాల మరణంతో అనాధగా మారిన చిన్నోడికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు.రూ.లక్షా22వేల అయిదు వందలను బ్యాంకులో స్నేహితుడి కుమారుడి పేరున పొదుపుచేసి బాండును శుక్రవారం నానమ్మ-తాతయ్యకు అందించారు. పెద్దపల్లి మండల రాంపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సాగర్ రావు (37) ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు. ఇదిలా ఉండగా ఏడునెలల క్రితం సాగర్ రావు సతీమణి సైతం ఆత్మహత్యకు పాల్పడింది.తల్లిదండ్రులు ఇరువురు మరణించడంతో వారి మూడేళ్ళ కుమారుడు శ్రీహాన్ష్ అనాధగా మారాడు.స్నేహితుడి కుమారుడి గురించి తెలుసుకున్న 2004 పదవ తరగతి ట్రినిటీ పాఠశాల బ్యాచ్ విద్యార్థులు చేతులు కలిపారు.రూ.లక్షా22వేల అయిదువందలను సమీకరించి బాలుడి నానమ్మ-తాతయ్యకు పొదుపు బాండు రూపంలో అందించి తమ హృదయాన్ని చాటుకున్నారు.బాబు చదువులకు అయ్యే ఖర్చులు భరించడానికి మరో స్నేహితుడు రమణారెడ్డి ముందుకు వచ్చాడు. స్నేహితుల ఔదర్యాన్ని చూసిన గ్రామస్తులు వారిని అభినందించారు.



# గంగమ్మ చెంతకు పయనమైన దుర్గమ్మ...

## - పెరిగిన ఆధ్యాత్మికత, సనాతన ధర్మం

**సూర్య జూలపల్లి**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో అమ్మవార్ల ప్రతిమలను భక్తులు నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా విజయవంతంగా దుర్గామాత శరన్నవ రాత్రులు నిర్వహిస్తున్నారు. 11 రోజులుగా పూజలు అందుకుంటున్న దుర్గమాత ప్రతిమ శుక్రవారం నిమజ్జనానికి పురవీధుల గుండా శోభాయమానంగా యువతుల కోలాటాలు, నృత్యాలు డీజే చప్పులతో నగర సంకీర్తన చేయగా గ్రామమంతా శ్రీ మాత్రే నమః, భవానీ మాత,దుర్గ మాత అంటూ అమ్మవారి నామాలతో గ్రామం మార్మోగిపోయింది. ఏటికేడు అమ్మవారి మండపాలు పెరుగుతూ ఉండడంతో పాటు సనాతన ధర్మం, మహిళలు, యువతి,యువకుల్లో



భక్తి భావం పెరిగింది.అమ్మవారు 11 రోజులు రోజుకొక రూపంలో భక్తుల పూజలు అందుకుంది.భక్తులు కుంకుమపూజలు,అర్చనలు, గోపూజలు,అక్షరాభ్యాసాలు,హెూమాలు,అన్నదానం నిర్వహించారు. ఈ యేడు దేవిమాత మండలి నిర్వహకులు రకరకాల ప్రసాదాలను నైవేద్యం సమర్పించుకున్నారు. దేవీమాత శోభ యాత్ర జరిగిన దారిపొడవున భక్తులు మంగళ హారతులను,కొబ్బరి కాయలను, నైవేద్యాలను సమర్పించుకున్నారు. అమ్మవారి ముందు భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు.బాణ సంచాలను కాల్చుతు,నిర్వాహకులు అమ్మవారి ప్రసాదం దారిపొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై భోలో జగదంబే, దేవీమాతకు జై.. జైజై మాత.. అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు..ఆ తర్వాత విగ్రహాన్ని రాయపట్నం గంగానదికి తరలించారు. నిర్వాహకులు కొండ రాంప్రసాద్,రఘు,శివకృష్ణ, రాజు,దేవసాని సూర్యనారాయణ,గీస సురేష్,అందె శివప్రసాద్, మడ్లపల్లి శ్రీనివాస్, శంకరాచారి, పాతకుల అనిల్, తాటిపల్లి శ్రీనివాస్,కూసుకుంట్ల మనోజ్ రెడ్డి, జక్కని రమేష్, నాగరాజు, శివ,నాగేంద్ర, అమరగాని సాయి, వేముల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఘనంగా "దసరా ఉత్సవాలు"...

## - ముగిసిన బతుకమ్మ దసరా ఉత్సవాలు

## - గాంధీ జయంతి రోజు బెల్టు షాపుల్లో జోరుగా మద్యం విక్రయాలు

**సూర్య రామడుగు**

తెలంగాణ ఆడపడుచులకు ప్రతిష్టాత్మకమైన పండుగ బతుకమ్మ పండుగను రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గురువారం అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజే దసరా పండుగ రావడం గమనార్హం. గాంధీ జయంతి పురస్కరించుకొనిమండల వ్యాప్తంగా వైన్ షాపులు బందు చేశారు. అయినప్పటికీ గ్రామాలలో బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరు అందుకున్నాయి. బెల్ట్ షాపు నిర్వాహకులుఅధిక ధరలకు మద్యం



విక్రయించడంతో మద్యం బాబుల జేబులకు చిల్లులు పడ్డాయి. రామడుగు మండలం గుండి గోపాలరావు పేట వెదిర వెలిచాల గ్రామాలతో పాటు పలు గ్రామాలలో గురువారం దుర్గాదేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వెళుతూ మహిళలు యువతులు యువకులు డీజే భక్తిపాటలతో నృత్యాలు చేస్తూ ఉర్రూతలూగించారు. అనంతరం ఆయా గ్రామాలలోని కెనాల్ చెరువులలో దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేశారు. శుక్రవారం రాత్రి రామడుగు మండల కేంద్రంలో దుర్గా దేవి విగ్రహాలను యువకులు డిజె పాటలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజు గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి.

## అమ్మవారి శోభాయాత్ర...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి శోభాయాత్ర శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారికి నిత్య పూజలు చేస్తూ, అమ్మవారు ఊరేగింపు సంద ర్భంగా కోలాటం నృత్యాలు చేయడం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## ఆత్మ హత్య చేసుకునేందుకు వెళ్లిన వృద్ధురాలుకు కౌన్సిలింగ్

### - పోలీసులం ఉన్నామంటూ భరోసా ఇచ్చిన సీఐ ఇంద్రసేనారెడ్డి

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని విఠల్ నగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు శుక్రవారం నగరానికి సమీపంలోని గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లగా ఆమెకు స్థానిక వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చి పోలీసులం ఉన్నాం అంటూ భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే సదరు వృద్ధురాలు తన పిల్లలు తనను పట్టించుకోవడం లేదని.. వాళ్లకు భారం కాకూడదనే ఉద్దేశంతో గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడింది. ఇంతలో ఒక ఆటోను కిరాయికి తీసుకొని గోదావరి నది వద్దకు వెళ్ళాలి.. నేను చనిపోవాలి అని ఆటో డ్రైవర్ చెప్పడంతో నేరుగా అతను ఆ వృద్ధురాలని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చాడు. వెంటనే రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలును ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన రెడ్డికి కల్పించగా సీఐ ఆ వృద్ధురాలని కూర్చోబెట్టి ఏం ఇబ్బంది వచ్చింది అమ్మ అంటూ వివరాలు తెలుసుకున్నారు. పిల్లలు పట్టించుకోకపోతే చనిపోవడం మార్గం కాదని, పోలీసులం ఉన్నామని భరోసా ఇచ్చారు. వెంటనే సదరు వృద్ధురాలు నివసించే విఠల్ నగర్ ప్రాంతం లోని ఆమె పిల్లలకు సంబంధించి ఎంక్వయిరీ చేసి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఆ వృద్ధురాలను ఇంటికి పంపించారు.

## మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**




జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి కోతిరాంపూర్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం అహింస ద్వారానే దేశానికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు,అలాగే ఆయన స్ఫూర్తిగా దేశ ప్రజలంతా సత్యం అహింస మార్గంలో నడవాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా విజయ దశమి వేడుకలు

**సూర్య, రాయికల్2**



రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా విజయ దశమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ప్రజలంతా ఉదయం నుండి దుర్గ మాత దర్శనం, ఆలయాల దర్శనం చేసుకున్నారు.నూతన వస్త్రాలంకరణతో టపాసులు బాణచంచాలు కాల్చి సంబరాలు జరిపారు. శమీ వృక్షం వద్ద అర్చకులు పూజలు చేసిన అనంతరం జమ్మి ఆకుతో అలయ్ బలాయి తీసుకొని పెద్దల వద్ద పిన్నలు ఆశీర్వాదం తీసుకున్నారు.గ్రామాల్లో ఆయుధ పూజ చేసిన తర్వాత గుమ్మడి కాయ బలి హరణ చేసి సంబరాలు జరిపారు.

## ఎన్నికల కోడ్... శిలాఫలకాల పేపర్లు అంటివేత



గ్రామాలలో "స్థానికుల" ఎన్నికల కోడ్ ప్రారంభమైంది. ఈ మేరకు గ్రామంలో ప్రధాన రహదారులపై ఉన్న ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. శీలాఫలకాలకు పేపర్లు అంటించి వేస్తున్నారు.

**పివీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

## ఘనంగా దసరా వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం దసరా పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై పాకాల గీత ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గా మాతను శోభాయాత్ర వైభవంగా నిర్వహించి గ్రామ కూడళ్లలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఎస్సై పాకాల గీత గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

## జమ్మిచెట్టు దగ్గర పూజలు నిర్వహించిన ఉద్యమకారులు

**సూర్య ఓదెల**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని హరిపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమ నాయకులు జమ్మి చెట్టు దగ్గర పూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండేడి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ కొలవాడు పాండవులు జమ్మి చెట్టు దగ్గర ఆయుధ పూజ చేసుకొని యుద్ధంలో విజయం సాధించారని మా ఉద్యమ నాయకులు అందరం దసరా రోజు జమ్మి చెట్టు దగ్గర పూజ చేసుకొని ఉద్యమకారుల హక్కులను సాధించుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపి, పి.ఎం.పి విభాగం ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు పలకల నరసింహారెడ్డి, కందుల అశోక్ పటేల్, బూరుగుపల్లి పుల్లారెడ్డి,ఉడత రాజయ్య, వేల్పుల కుమార్, గుండేటి మహేష్ తదితరులు పూజలో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు...

**సూర్య మల్యాల**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి మ్యాక లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ నాగులపేట సంజీవ్ వీరబత్తిని పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుపాము హల్ చల్

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శివశంకర్ సెలూన్ ముందుగల ఒక బైక్ లో చేరిన నాగుపాము హల్చల్ చేసింది. శుక్రవారం రాత్రి బస్టాండ్ ఆవరణలోసెలూన్ ముందు ఉన్న బైక్ లో నాగుపాము ఉండడాన్ని అటుగా వెళుతున్న వ్యక్తులు చూసి బైక్ పరిసర ప్రాంతాల వ్యక్తులను అలర్ట్ చేశారు. ఒరిస్సాకు చెందిన కార్మికులు నాగుపామును పట్టడానికి ప్రయత్నించగా అది కొంతసేపు బుసలు పడుతూ ఉండడంతో అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. కాగా కార్మికులు చాకచక్యంగా వ్యవహరించి నాగుపామును పట్టి పొదల్లో పంపించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఎల్ఎండి కాలనీలో

# ఘనంగా రామ్ లీలా కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి**





**సూర్య, తిమ్మాపూర్**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో రామలీల కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రామలీల మైదానంలో రావణ ప్రతిమను ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో టపాసులు పేల్చి ప్రతిమను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తిమ్మాపూర్ మండలం తో పాటు కరీంనగర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి జనం పెద్ద సంఖ్య హాజరయ్యారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి టపాసులు పేల్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ఎండిలో రామలీల కార్యక్రమాన్ని 1996లో నిర్వహించినట్లే ఈసారి పూర్వ పద్ధతిలో నిర్వహించడం జరిగిందని, ఇకనుండి ఇలాగే నిర్వహిసామన్నారు. దీనికి రాజకీయ రంగు రుద్ది గత పాలకులు సిగ్గు శరం లేకుండా దీనిపై డబ్బులు వసూలు చేసి సినిమాల రిలీజ్ కోసం వేదికగా చేసుకొని రాజకీయ మయం చేశారని ఆరోపించారు. ఇలా చేయకుండా ఉండేందుకే రాజకీయాలకతీతంగా పండుగలు చేసుకోవాలనే ఉద్దేశంతో ఎల్ఎండిలో రావణ దహన కార్యక్రమాన్ని చెడుపై మంచి సాధించిన విజయమనేది ప్రజలకు చెప్పాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. ఎల్ఎండి పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ లీలా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, సుధగోనీ లక్ష్మీనారాయణ గౌడ్, బుదారపు శ్రీనివాస్, కేతిరెడ్డి ఎల్లా రెడ్డి, మడుపు శ్రీనివాస్ రెడ్డి, గూడ కమలాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన పలువురి పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పరిధిలోని రెడ్డి పల్లి గ్రామంలో దసరా పండుగ గురువారం రోజున గ్రామానికి చెందిన వడ్డేపల్లి అజయ్(25) తండ్రి సమ్మయ్యను అంబాల మోహన్ (26) తండ్రి లింగయ్య, అంబాల అరుణ్(27) తండ్రి కొమురయ్యలు ఇనుప రాడ్‌తో దాడి చేశారు. వెంటనే అజయ్‌ని ఆసుపత్రికి తరలించగా ఆయన తండ్రి సమ్మయ్య వీణవంక ఎస్ఐ తిరుపతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పేరు మార్పు

నేను అనగా SRIDHAR SUVARNA s/o. KISTAIAH, ఇంటి నెం. 16-1-141/బి, హనుమండ్లపాలె,మోతుకులగూడెం,జమ్మికుంట మండలము, కరీంనగర్ జిల్లా వాస్తవ్యుడను. నేను నా యొక్క పేరు మరియు నా యొక్క తండ్రి పేరును తెలంగాణ రాజ పత్రము నెం. 445 తేది. 26-08-2025 ప్రకారం మార్చు కున్నాను. కాగా ఇప్పటినుండి SUVARNA SRIDHAR SHARMA ,S/O. SUVARNA KISTAIAH SHARMA గా పిలువగలరు.

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

**- ఆకట్టుకున్న రావణాసుర వధ**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్‌లో విజయదశమి పర్వదిన వేడుకలు గురువారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలో కార్యదర్శులు ఏర్పాట్లు చేశారు. హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. దసరా పండుగ వేడుకలను హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా మైదానంలో భారీ గేట్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఉత్సవ విగ్రహాల ప్రత్యేక పూజల కోసం వేదికను సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కోసం వేదిక ఏర్పాటు చేశారు. రావణాసుర వధ ఏర్పాటు చేశారు. పట్టణంలోని రామాలయం నుండి



ఉత్సవ విగ్రహాలను డప్పుచప్పుళ్లతో మేళ తాళాలతో ఊరేగింపుగా వాహనంలో మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నిలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆయన సతీమణి శాలిని రెడ్డి, కుమార్తె శ్రీనిక రెడ్డిలు పాల్గొని పూజారుల ఆశీర్వచనాలు పొందారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దసరా సందర్భంగా గుమ్మడికాయ కొట్టి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పలువురు చిన్నారులు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వరంగల్ కు చెందిన గాయకులు అనేక పాటలను పాడి ప్రజలను ఆకట్టుకున్నారు. మైదానంలో ప్రజలందరికి సాంస్కృతిక కార్యక్రమాలు కనపడే విధంగా రెండు ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ప్రజల కోసం త్రాగునీటి సౌకర్యం కల్పించారు. చెల్పూర్ పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. చివరగా రావణాసుర వధ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సిఐ కరుణాకర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్ఐ యూనస్ అలీ, ఏఎస్ఐ రాజేశ్వర రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఖాలిద్, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, వ్యాఖ్యాత విష్ణుదాస్ గోపాల రావు, డాన్స్ మాస్టర్ శ్వేత, మున్సిపల్ సిబ్బంది ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, అనిల్, రొంటాల సుధీర్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సుందరేశ్వరుల దుర్గాభవానీల పట్టాభిషేకం

**- అర్ధనారీశ్వరీ అలంకరణలో అమ్మవారు**

**- అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మేయర్ సునీల్‌రావు**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న దుర్గాభవానీ శరన్న వరాత్రుల చివరి రోజైన శుక్ర వారం దుర్గాభవానీ అమ్మవారుఅర్ధనారేశ్వర అలంకరణలో నంది, సింహ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. సుందరేశ్వరుల, దుర్గాభవానీల పట్టాభిషేకం, రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావులు ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటి బాధ్యులు ఈ సందర్భంగా వారిని అమ్మవారి శేషవస్త్రాలతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేసారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు సౌందర్యల హరి పారాయణం చేశారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరు పతి, ముక్క ప్రభాకర్, మాజీ కార్పోరేటర్లు వంగళ శ్రీదేవి, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, పడకంటి వినోద్ కుమార్, మోటూరి అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పోలీసు జాగిలం డానీ మృతి

**- నివాళులర్పించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు జాగిలం డానీ (10 సంవత్సరాలు) గురు వారం అర్ధరాత్రి అనారోగ్యం కారణంగా మరణించింది. డానీ మృతి పట్ల కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, శుక్రవారం ఉదయం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డొబెర్మెన్ పిన్‌శ్చర్ జాతికి చెందిన డానీ 2015 బ్యాచ్‌కు చెందినది. డానీ ట్రాకర్ జాగిలంగా ప్రత్యేక శిక్షణ పొంది, గత 10 సంవ త్సరాలుగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా దొంగతనాలు, హత్యల వంటి అనేక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తన వంతు కృషి చేసింది. ఈ సంద ర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ డానీ సేవలను కొనియా డారు. డానీ మృతి పట్ల కమిషనర్ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కానిస్టేబుల్ టి. మురళి గత పదేళ్లుగా డానీకి హ్యాండ్లర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా, డాగ్ హ్యాండ్లర్‌లు మురళి, రాజు, శంకర్, మహేం దర్, కపిల్, రాజిరెడ్డి, రాజులతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి, దుర్గామాత నిమజ్జన వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాలు, జమ్మి చెట్టు వద్ద పండితులు వేద మంత్రాలతో శమీ పూజ నిర్వహించగా జమ్మి ఆకులు పంచుకొని, దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో పోలీసులు ఆయుధ పూజ చేశారు. తాడికల్‌లో దుర్గామాత మండపాల వద్ద వాహన పూజలు నిర్వహించారు. శుక్రవారం నవరాత్రి పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జనం ఘనంగా జరిగింది. గొల్లపల్లి, కొత్తగట్టు, తాడికల్‌తో సహా పలు గ్రామాల్లో శోభాయాత్రలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువకులు నృత్యాలతో సందడి చేశారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిర్వాహకులు, మాలాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గాదేవి ఊరేగింపు యాత్ర

**- డీజే మోతలు, కోలాటాలు**

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని గ్రామాలలో దుర్గాదేవి ఈ ఊరేగింపు యాత్ర గురు, శుక్రవారాలు భక్తుల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగింది. మండలంలోని నాగిరెడ్డిపూర్, లక్ష్మి దేవిపల్లి గ్రామాలలో గురువారం ఊరేగింపు కొనసాగగా, గంగాధర గ్రామంలో శుక్రవారం దుర్గాదేవి ఊరేగింపు చేశారు. ఊరేగింపులో మహిళలు బతుకమ్మ, కోలాటాలు దండియాలతో గ్రామంలో వైభవం గా జరిగింది. ప్రతిస్థాపన నుండి మొదలుకొని పదకొండు రోజుల పాటు దేవి నవరాత్రి పూజలు నిర్వహించారు. భక్తులు మాలలు ధరించి రోజువారీ కార్యక్రమాలు పూర్తి చేశారు. భక్తులు ఉత్సవ కమిటీలుగా ఏర్పాటు చేసుకొని దుర్గాదేవిని సందర్శించడానికి వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# గాంధీ జయంతి అయితే మాకేంటి...?

## - మా వ్యాపారం.. ఆపేదెవరూ..! - ప్రభుత్వ ఆదేశాలు భేఖాతర్

## - జోరుగా మద్యం,మాంసం విక్రయాలు..

**సూర్య మెట్‌పల్లి:-**
తెలంగాణలో పండగ అంటేనే ముక్కా, సుక్కా అది లేకుంటే ఎలా అంటున్నారు కొందరు వ్యాపారులు. రాష్ట్రంలోనే అతిపెద్ద పండగ అయిన దసరా నాడు ఇవి బంద్ చేయమంటే ఎలా అని కృశ్చన్ చేస్తున్నారు. పొరపాటున దసరా నాడు గాంధీ జయంతి వచ్చింది.. అయినంత మాత్రాన నాన్వెజ్ లేకుంటే మందు కొట్టకుండా కష్టమే అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మెట్‌పల్లి డివిజన్ పరిధిలో పలుచోట్ల మాంసం,మందు విక్రయాలు జోరుగా సాగాయి. గురువారం గాంధీ జయంతి సందర్భంగా మాంసం, మద్యం సేవించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, మెట్‌పల్లి పట్టణంలో దానికి విరుద్ధంగా మాంసం అమ్మకాలు స్వేచ్ఛగా కొనసాగాయి. మున్సిపల్ కమిషనర్ మూడు రోజుల క్రితమే గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రం లో ఎక్కడా మాంసం విక్రయాలు జరగకూడదని యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చారు. తాఖీదులు జారీ చేసిన విక్రయదారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. కాగా, మాంసం



అమ్మకాలపై మున్సిపల్ కమిషనర్ మోహన్ ను వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు. ఈ విషయం పై మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ను వివరణ కోరగా మెట్‌పల్లి పట్టణంలో ఎక్కడ కూడా అమ్మకాలు జరగడం లేదని మూడు రోజుల క్రితమే మాంసం విక్రయ దారులకు నోటీసులు అందజేశామని తెలియజేశారు. అదేవిధంగా మాంసం అమ్మకుండా స్పెషల్ టీంలు ఏర్పాటు చేశామని.కమిషనర్ పండగ సందర్భంగా అందుబాటులో లేదని ఎవరైనా మాంసం అమ్మినట్లు తెలిస్తే మున్సిపల్ కమిషనర్ వచ్చిన తర్వాత తెలిపి కమిషనర్ చెబితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు మాత్రం జోరుగాసాగాయి.

**- జోరుగా మద్యం..**

ఇదిలా ఉండగా డివిజన్ కేంద్రం తో పాటు పలు మండలాలు గ్రామాలలో మద్యం ఏరులై పారింది గాంధీ జయంతి రోజు మద్యం అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారికంగా ఉన్న మద్యం దుకాణాలు మూసివేసి. అనధికారికంగా ఉన్న మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) తెరచి ఉంచారు.దీంతో గాంధీ జయంతి రోజు మద్యం ప్రియుల కిక్కు కు కొదవలేకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టినట్లు పలువురు చర్చించుకున్నారు.గాంధీ జయంతి రోజు మద్యం విక్రయాలపై ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ ను వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా సెల్ ఫోన్ లో అందుబాటులోకి రాలేదు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

## - షమీ పూజలో పాల్గొన్న మంత్రి అడ్లూరి - విజయ సూచకంగా తుపాకీ పేల్చిన ధర్మపురి సిఐ, ఎస్ఐలు

## - గోవింద నామస్మరణతో మార్మోగిన ధర్మపురి క్షేత్రం

**సూర్య ధర్మపురి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో విజయదశమి వేడుకలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం అత్యంత ఘనంగా



నిర్వహించారు. పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జమ్మి గద్దె వద్ద జరిగిన షమీ పూజలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారల ఉత్సవ మూర్తుల సేవలు దేవాలయం నుండి బయలుదేరి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్యన భక్తజనం వెంట రాగా జంబి గద్దె వద్దకు చేరుకున్నాయి. కమలాపూర్ రోడ్ లో ఏర్పాటుచేసిన జంబి గద్దె మంటపం లోని జమ్మి వృక్షం వద్ద స్వామి వారలను ఆసీనులను చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం విజయ సూచకంగా ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ లు తుపాకీతో గాలిలోకి కాల్పులు జరిపారు.



అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తుల సేవలు వేలాదిమంది భక్త జనం వెంట రాగా పురవీధుల గుండా ఊరేగిస్తూ స్వామి వారలను దేవాలయానికి తీసుకెళ్లారు. దారి పొడువున మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. భక్తుల గోవిందా గోవిందా నామస్మరణలతో ధర్మపురి క్షేత్రం పులకించిపోయింది. మంత్రి లక్ష్మణ్ కుమార్ సేవా పల్లకిలను మోసే బోయిలకు 45 వేల రూపాయల నగదును బహుమతిగా అందించారు. ఈ వేడుకలలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు.

# గాంధీ జయంతి సాక్షిగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు.

## - విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు - మామూళ్ల మత్తులో అధికారులు

**సూర్య ఓదెల**
ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాప్ లతో గాంధీ జయంతి సాక్షిగా మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. మందుబాబుల జేబులకు చిల్లులు పడగా ఎక్సైజ్ అధికారుల జేబులు మాత్రం నిండాయి. దసరా ముందు రోజే తీసుకొచ్చి పెట్టుకున్న మద్యం నిలువలను అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు , చూసి చూడనట్టుగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులు , అమ్మకాల్లో టార్గెట్ ను అందుకున్నట్లున్నారు. గ్రామాల్లో ఇప్పటికే గుడుంబా అమ్మకాలు పెద్ద ఎత్తున జరుగుతుండడం అధికారుల అండదండలతో బెల్ట్ షాపులు నడుపుతున్నారని జనాలు ఆందోళనలో ఉన్నారు. ఎక్సైజ్ అధికారులు నమ్మకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అడప దడప తనిఖీలతో మామూళ్ల మత్తు లో జోగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . గాంధీ జయంతి రోజు మద్యం అమ్మకాలు జరపకూడదని ఉన్న ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులను మూసివేసి బెల్ట్ షాపులను మాత్రం కావాలని చూసి చూడనట్టు వదిలేశారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులపై చర్యలు ఉంటాయా, బెల్ట్ షాప్ నిర్వాహకులపై చర్యలు ఉంటాయా వేచి చూడాల్సిందే అని అంటున్నారు.



# మహాత్మా గాంధీ సిద్ధంతాలను ఆచరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలుఅందించిన మహనీయుడు, జాతిపిత ,మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించారు. గాంధీ సిద్ధంతాలు,ఆశయాలను అందరూ ఆచరించాలని ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు.దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాద యాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డి.డబ్ల్యు.వో నరేష్, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి సునీత, ఏ.వో హాకీమ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారంనాడు జాతిపిత మహత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా అడిషనల్ డీసీపీ భీం రావు, మహత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, సత్యం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక దేశాలు నేటికీ ఆయన మార్గాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. మనం కూడా మహత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ, వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానిమియాతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల కృషితో పోయిన రెండు మొబైల్స్ రికవరీ

**సూర్య తిమ్మాపూర్**
గత ఆరు నెలల క్రితం పోగొట్టుకున్న రెండు మొబైల్స్‌ను CEIRటెక్నాలజీ ద్వారా కనుగొని, బాధితులైన తిమ్మాపూర్ మండలానికి చెందిన రొండ్ల వినోద్, సిగుళ్ల రాజయ్యలకు అప్పగించడం జరిగిందని ఎల్ఎండి కాలనీ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే CEIR పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని పోలీసులు తెలియజేశారు.



విజయదశమి రోజున

# ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం


## - ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది - తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి

**సూర్య, తిమ్మాపూర్**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగునూర్)లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రథమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీ లోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ శాఖ ను మొదలుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి విద్యార్థులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి, ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు. శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృ భూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి, దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు. ఈ విజయదశమికి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి







ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్ళు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతి గాంచిన జాతీయవాద సంస్థగా నిలిచిందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిందన్నారు. ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించిందని చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్‌కు సర్ సంఘచాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కారములు, యోగ, ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు, సూచనలు, భారతీయ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు. ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా, భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి, భారతదేశాన్ని తమ మాతృ భూమిగా భావించే ప్రజల కోసం, దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం, సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. సమాజంలోని రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్‌ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని, ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో... ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందని, గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాలతో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ (అలుగునూరు) శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ20మంది, బాల13మంది, శిశు2, మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 33 శుక్రవారాలుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ వారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి గ్రామానికి చెందిన దండ అనిల్ రెడ్డి - సమతా రెడ్డి దంపతులు, వారి కూతుర్లు దండ వైష్ణవి రెడ్డి, అక్షయ రెడ్డి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, దుర్గామాత సేవా సమితి ఉపాధ్యక్షులు సల్లవెల్లి శంకర్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కర్రి వెంకట నర్సయ్య (డీలర్), గోనెల మొండయ్య, కొలిపాక ఎల్లయ్య, నిమ్మల రాయనర్సు, రాయణవేణి అనిల్, రాయణవేణి రాజు, గోనెల చందు, గోనెల అజయ్, రాయణవేణి చిన్న అనిల్, గోనెల బిట్టు, గోనెల అరవింద్, గోనెల బన్ని, గోనెల సన్ని, పూదరి మణిదీప్, బాబాల శ్రావణ్, సాత్విక్, భక్తులు పాల్గొన్నారు.

## "ఆమనిని" ఘనంగా సన్మానించిన కర్ర సత్య ప్రసన్న వెంకట్రామిరెడ్డి

**సూర్య, రామడుగు**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2లో రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన బందారపు తిరుపతి గౌడ్ కుమార్తె ఆమని ఎంపీ ఓగా ఉద్యోగం సాధించింది. కాగా శుక్రవారం గోపాలరావుపేట మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి దంపతులు ఉద్యోగం సాధించిన ఆమనిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..మొదటి ప్రయత్నంలోనే సాధించిన ఆమని ఇంకా ఉన్నత ఉద్యోగం సాధించాలనిఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మీరాజం, గోపాలరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి, వెల్లి గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన సత్య ప్రసన్న రెడ్డి

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన మేకల సుధాకర్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మేకల శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నవెంకటరాం రెడ్డి దంపతులు శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీరాజం, గోపాలరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి, వెల్లి రవి, మేకల కల్పన, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్యపర్చడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**సూర్య, మల్యాపూర్**



సమాజాన్ని చైతన్యపర్చడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కోరుట్ల నియోజకవర్గ నాయకుడు పుదారి నిషాంత్ కార్తికేయ అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల టియూడబ్ల్యూజే ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ప్రారంభం కాగా పాత్రికేయులను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫోర్త్ ఎస్టేట్ విలువలతో పనిచేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉందన్నారు. మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్, ఈసీ మెంబర్ నిమిషకవి రాజేష్, ఉప అధ్యక్షులు సబావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, వాసం మధుకర్ పాల్గొన్నారు.


## కన్నుల పండువగా విజయదశమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గురువారం విజయదశమి వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. వీణవంకలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులతో, గ్రామస్థులతో కలిసి చౌదరి గద్దె వద్ద పూజలు చేసి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపి విజయదశమి వేడుకలు అందరికి విజయాలు కలగాలని కోరుకున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో మహిషాసుర సంహార కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించగా ఎమ్మెల్యే స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో మహిషాసురుడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నర్సింగాపూర్ గ్రామంలో దసరా వేడుకలు నిర్వహించగా గ్రామస్తులందరూ జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, భాను చందర్, శాఖపల్లి మహేష్, మైనార్టీ నాయకులు యాసీన్, పుప్పాల చందర్ తో పాటు నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.





## విజయానికి ప్రతీక విజయదశమి...

**సూర్య, చిగురుమామిడి**



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి వేడుకలను గురువారం ఇందుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ వెనుక పురాణాల్లో ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. చెడుపై మంచి విజయం సాధించిన రోజు, రావణుడిపై రాముడు యుద్ధంలో గెలిచిన రోజు, మహిషాసురుడి అంతంతోపాటు అరణ్యవాసం ముగించిన పాండవులు జమ్మిచెట్టు పై ఉంచిన అస్త్రాలను తిరిగి తీసుకున్న రోజు ఇవన్నీ విజయానికి ప్రతీకలే. తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన దసర రోజు ఉపాధి కోసం వివిధ ప్రాంతాలలో నివసించే వారంతా సొంత ఊర్లకు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ ప్రత్యేక అధికారి బండ రాజశేఖర్ రెడ్డి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేయగా ఇందుర్తి గ్రామానికి పుట్టం పోసిన కేతిరెడ్డి వంశస్తులైన కేతిరెడ్డి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకును ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుమంత్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాజె రఘునాథరెడ్డి, అందె పెద్ద స్వామి, చిన్న స్వామి, కంతాల శ్రీనివాస్ రెడ్డి, సురేష్, కేతిరెడ్డి వంశస్థులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

- 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం - నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసు కోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ ఎం.గోవిందరావు. సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడిగిండి లో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతి ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరము దని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవింద రావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ



బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ స్పందిస్తూ... ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడు తుందని ఈ సందర్భంగా సీఎండీ నానావత్ బలరామ్ నాయక్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతి ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకా రం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవను ఒడటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) బి.వెంకన్న జాదవ్, జీఎం( కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అన్నాసాగర్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో (100సంవత్సరాల) శతాబ్ది ఉత్సవాలు...!

- గడపలోనే మన కులం గడప దాటితే భారతీయులం..!
- ఆర్ ఎస్ ఎస్ జిల్లా ప్రచారక్ ప్రకాష్ జి

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ స్వయం సేవక్ స్థాపన జరిగి వంద సంవత్సరాల కాలంగా నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ శత జయంతి ఉత్సవాలను ఎల్లారెడ్డి ఖండా అన్నాసాగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ కామారెడ్డి జిల్లా ప్రచారక్ ప్రకాష్ జి మాట్లాడుతూ యువతకు,రాష్ట్రీయ స్వయంసేవక్ చేసిన కార్యక్రమాలు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మార్గనిర్దేశం చేశారు, అన్నాసాగర్ గ్రామంలో 22 మంది స్వయం సేవకులును అభినందించారు, గర్వించదగ్గ విషయమని అయన కొనియాడారు ఆర్ఎస్ఎస్ యొక్క 100 సంవత్సరాల వేడుకను అన్న సాగర్ గ్రామంలో జరుపుకోవడం గర్వకారణంగా ఉందని గ్రామ యువకులు స్వయంసేవక్ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ,గ్రామ యువకులు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజేన్స్ దసరా సమ్మేళనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం,అలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహిం చారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ, దసరా క్రీడల్లో విజేతలకు హరి అశోక్ కుమార్ బహుమతులు అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్ 70 వ జన్మదిన వేడుకలు నిర్వహించా రు.అనంతరం జమ్మి ఆకులు పంచుకొంటూ హిందూ,ముస్లిం,క్రిస్టియన్ భాయ్,భాయ్ అంటూ అలయి బలయ్ తో దసరా శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో సర్వమత సోదర,సోదరీ భావం తో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటీ జేన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా అలయి బలయ్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షు లు బొల్లం విజయ్, పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావ్,కే.సత్యనారాయణ,ఎలమిల్ల సత్తయ్య, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జాఫర్,వజీర్,,మానాల కిషన్,దేవేందర్ రావు,నారాయణ,సంజీవ రావు,కరుణ,జలజ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటిజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి గెలిచిన శుభదినం విజయదశమి

**- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**సూర్య మెట్పల్లి**



విజయదశమి అనేది చెడుపై మంచి గెలిచిన పర్వదినం, ధర్మం ఎప్పటికీ అధర్మంపై గెలుస్తుందని గుర్తుచేసే శుభ దినమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు అన్నారు. పట్టణ ంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ంలో విజయదశమి పర్వదినం సందర్భంగా శోభాయమానంగా నిర్వహిం చిన శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకు ంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు పాల్గొన్నారు. ప్రతి ఇంటిలో సిరిసం పదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శమీ పూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ధార్మిక విశ్వాసాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు .నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్,కార్య నిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, గురుస్వామి మంత్రి అంజయ్య, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చిలమంతుల శివ,చెపురి రాము,పడిగెల నరేందర్,కాటిపెల్లి అదిరెడ్డి, అవుట్ల లక్ష్మణ్,సోమూల లక్ష్మరెడ్డి,జెడి సుమన్ ,అర్చకులు అశోక్ శర్మ,శుక్లాసాగర్ శర్మ,కోటగిరి గంగశ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా పుణ్యతిథి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్..**

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంతో పాటు మెట్టుపల్లి లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా ఆయా ఆలయాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కొంతం రాజం,మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,ఆయా మున్సిపల్ లకు చెందిన మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వివిధ హోదాలో ఉన్న నాయకులు హాజరయ్యారు.

## మన స్థాపంతో ఆత్మ హత్య

**సూర్య గొల్లపల్లి**

మన స్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో చోటు చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. వివరాలల్లోకి వెళ్ళితే కల్లేపేల్లి హరీష్,వయస్సు 34 సం. అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపం చెంది క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు, అతని భార్య కల్లేపేల్లి గౌతమి ఇచ్చిన పిర్యాదు మేరకు సు ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మావోలు జన జీవన స్రవంతిలో కలవండి

**-రివార్డులు అందజేసి కేసులు ఎత్తివేస్తాం - పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ యాదవ్**


**సూర్య కాల్వశ్రీరాంపూర్**



మావోయిస్టులు ఉద్యమంలో ఉండి ఏం సాధించ లేరని జన జీవన స్రవంతిలో కలవాలని కేసులు ఎత్తివేసి రివార్డులు అందిస్తామని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ యాదవ అన్నారు. గురువారం మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ స్వగ్రామమైన ముదలంలోని కిష్టంపేట గ్రామానికి వెళ్లి రాజిరెడ్డి తల్లి వీరమ్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రాజిరెడ్డి తల్లి వీరమ్మ అనారోగ్యంతో బాధప డుతుందని రాజిరెడ్డి లొంగిపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే రివార్డుతోపాటు కేసులు కొట్టేస్తామన్నారు. వారం రోజుల్లో గా మావోయిస్టు నేత రాజిరెడ్డి తల్లికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నా ర.అనంతరం వీరమ్మకు పండ్లు, చీర, నగదు అందించారు. నాకు ఆరోగ్యం సహకరించడం లేదని నువ్వు ఎక్కడ ఉన్నా త్వరగా రావాలని నీ బెంగతో తండ్రి చనిపోయాడని ఎక్కడ ఉన్నా తిరిగిరావాలని మావోయిస్టు రాజిరెడ్డి తల్లి వీరమ్మ కోరారు. ఏసీపీ వెంట సుల్తానాబాద్ సిఐ కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం మున్సిపల్ కార్యాలయం లో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీనగర్ లోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలి అన్నారు. శాంతియుత మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, అనుమల బాబురావు, ఉట్ల వరప్రసాద్, పల్ల సురేష్, టీకే ప్రభాకర్, న్యాతరి శ్యామ్ సుందర్, కాసర్ల రాజమౌళి, టీకే ప్రభాకర్. వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనంద కోలాహల మధ్య దుర్గామాత నిమజ్జన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా మాత ఉత్సవ మూర్తులను ఆనంద కోలాహల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసక్తి గలవారు అమ్మవారి చీరలను, లడ్డు మహాప్రసాదాన్ని వేలంపాటలో పాల్గొని దక్కించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో అమ్మవారిని దర్శించుకుని పూలు, పండ్లు, నైవేద్యము సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మహిళల కోలాట ఆట పాటల తో, భక్తుల భజన సంకీర్తనలతో, భాజ భజంత్రాల తో గ్రామాల్లో ఊరేగింపుగా వెళ్లి గ్రామా ల్లోని చెరువులు, హుస్సేన్ మియా వాగు, మానేరు నదిలో నిమజ్జనం చేశారు. వెళ్లి రా దుర్గామాత మళ్లీ రావమ్మా అంటూ నిమజ్జనం చేస్తూ దుర్గామాతను వేడుకున్నారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు

**సూర్య రుద్రంగి**

మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంలో దసరా వేడుకల సందర్భంగా ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు కోవెల పైనుండి ఊరేగింపుగా వెళ్లి ముందుగా గ్రామ పంచాయతీ వద్ద జమ్మి పూజ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జమ్మి వద్దకు చేరుకుని ఆనవాయితీగా వస్తున్న





జమ్మిపూజ వేడుకలు నిర్వహించారు. అక్కడ నుండి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు, గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను మేళతాళాల నడుమ ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవానికి స్వామివారు చేరుకోగానే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పూజారులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రావణాసురుడి బొమ్మను దుర్గామాత చేతుల మీదుగా దహనం చేశారు. అనంతరం ఒకరికి ఒకరు జమ్మి ఆకు ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు, నూతన వస్త్రాలు ధరించి దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. దసరా సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గ్రామాలు జరుపుకోవడంతో ఆయనకు గ్రామస్తులు, నాయకులు, అధికారులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీవో నటరాజన్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత – మనోహర్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గ దేవి నిమజ్జన వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం తోపాటు మండలం లోని రామాజీపేట్, ఇటిక్యాల, అల్లిపూర్,మైతాపూర్,భూపతిపూర్, మూటపల్లి,కొత్తపేట,కిష్టంపేట, కట్కాపూర్, ఆలూరు, వీరాపూర్, ధర్మాజీపేట, తట్లవాయి, అయోధ్య, కుమ్మరిపల్లి, తదితర గ్రామాల్లో దుర్గ మాత నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా వస్త్రాలు ధరించి మహిళలు,యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. కోలాట,బతుకమ్మ పాటలతో అందరూ ఉల్లా సంగా ఊరేగింపులో పాల్గొన్నారు.కొన్ని గ్రామాలలో మహిససుర మర్ధిని కార్యక్రమం నిర్వహించి,టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. వివిధ గ్రామాలలో అమ్మవారి లడ్డు ప్రసాదం భక్తులు పోటీ పడి దక్కించుకు న్నారు.రామాజీపేట గ్రామంలో నవ దుర్గ సేవ సమితి సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.అనంతరం అమ్మవారి ఊరేగింపు ఆయా గ్రామాల వీధుల గుండా కొనసాగి చెరువులో నిమజ్జనం చేశారు.

## గాంధీజీ సేవలు మరువలేనివి

**సూర్య సారంగాపూర్**



భారత జాతి పిత మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు.సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక దేశం ఏర్పాటు కోసం ఎనలేని కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు,సింగిల్ విండో చైర్మన్ గురునాధం మల్లారెడ్డి, విడిసి అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,ఆలయ అధికారి రజనీకాంత్,మాజీ సర్పంచ్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ చేసిన పోలీసులు

**సూర్య కరీంనగర్**



బెజ్జంకి జాన్సన్ అనే వ్యక్తి తన వివో ఫోన్ ఇరుకుల గ్రామంలో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.తరువాత CEIR టెక్నాలజీ సహాయంతో ఆ ఫోన్ హైదరాబాద్ లో ఉన్నదని గుర్తించి రికవరీ చేయడం జరిగింది.శుక్రవారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను సంబంధిత యజమాని జాన్సన్‌కు అప్పగించారు. ఇట్టి ఫోన్ రికవరీలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సీఐ అభినందించారు.

## యుప్ టివి అధినేత స్వగృహంలో ఘనంగా విజయదశమి వేడుకలు

**సూర్య, వీణవంక**



యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి స్వగృహంలో గురువారం విజయదశమి సందర్భంగా వేద పండితులు సతీష్ అయ్యగారు ఆధ్వర్యంలో శమీ వృక్షాన్ని ప్రతిష్టిపించి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పాడి ఉదయ్ నందన్, గ్రామ ప్రజలు, వివిధ కులాల పెద్దమనుషులు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం గ్రామ ప్రజలు జమ్మిని తీసుకుని ఒకరి ఒకరు పరస్పరంగా అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో మెరుగైన విద్య కోసం చిన్నారులు, ఐఐటి డాక్టర్లు, కలెక్టర్లు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలంటే విద్యార్థులకు చిన్నప్పటి నుండి మెరుగైన విద్య అవసరం అని, ఇందు కోసం గ్రామంలో త్వరలో ఉచితంగా విద్యార్థులకు ఆన్ లైన్ కోచింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి పనిలో విజయం సాధించాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలందరికి, మండల ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పీటిసి దాసరపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, ఆయిత బాబాన్న, అల్లంకి నాగన్న, సమ్మిరెడ్డి, మంతెన శ్రీధర్, సమిండ్ల చిట్టి, అమృత ప్రభాకర్, వేణు, సందీప్, కూచనపెల్లి సాంబయ్య, మోటం వెంకటేష్, విష్ణు, కుమార్, దాసారపు సమ్మయ్య, రాజు, అశోక్, రాజేష్, తాళ్లపెల్లి నాగరాజ్, తాటికొండ శివ కుమార్, నీల సుదర్శన్, రాజయ్య, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి శేఖర్, పస్తాం కుమార్, రెడ్డిరాజుల భాస్కర్, పోచయ్య, వీణవంక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత క్రికెటర్ అభిషేక్ శర్మ సోదరి వివాహ వేడుకల్లో

**– బరసా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**సూర్య ఎల్లారెడ్డి**



పంజాబ్ లోని అమృత్ సర్ లో శుక్రవారం జరిగిన భారత దిగ్గజ యువ క్రికెటర్ అభిషేక్ శర్మ సోదరి కోమల్ శర్మ వివాహ వేడుకకు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ భారసా ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరైనారు ,అభిషేక్ శర్మ తండ్రి రాజ్ కుమార్ శర్మ గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జాతిపిత బాపూజీ మార్గం అనుసరణీయం

**- మాడిశెట్టి అభిలాష్**

**సూర్య రుద్రంగి**



జాతిపిత బాపూజీ మార్గం అనుసరణీయమని యూత్ కాంగ్రెస్ నాయకులు మాడిశెట్టి అభిలాష్ అన్నారు. మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామాల్లో అధికారులు, నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి జాతిపిత బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడిశెట్టి అభిలాష్, పూదరి మహిపాల్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ తన జీవితాన్ని పూర్తిగా దేశ సేవకు అంకితం చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాత్మ గాంధీ అహింస మార్గాన్ని చూపాడని దానిని ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగు జాడల్లో నడవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని అక్కంపల్లి గ్రామంలో త్రాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో గ్రామ మహిళలు గురువారం ఖాళీ బిందెలతో గ్రామ పంచాయతీ భవనం వద్ద మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి త్రాగునీరు రావడంలేదని అడిగినా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. గత నాలుగు నెలల క్రితం గ్రామ పంచాయతీ బోరు మోటార్ వద్ద విద్యుత్ తీగకు తలిగి గేదె మృతి చెందడంతో తీగలను తొలగించారు. ఇప్పటివరకు విద్యుత్ తీగలను ఏర్పాటు చేయకుండా ప్రక్కన ఉన్న రైతు కు చెందిన బోరు మోటారు వద్ద నుంచి విద్యుత్ కనెక్షన్ తీసుకొని గ్రామస్థులకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారు. కాగా ఆ రైతు విద్యుత్ తీగలను తొలగించడంతో నీళ్లు రావడం లేదని, మిషన్ భగీరథ పథకం ద్వారా వస్తున్న నీళ్లు కలుషితంగా వస్తు న్నాయని వాటిని వాడేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపక గ్రామ శివారులో వ్యవసాయ బోరు మోటార్ వద్ద నుంచి నీటిని తీసుకొస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సృజనను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 505 మార్కులతో స్టేట్ 35వ ర్యాంకు సాధించి డి.ఎస్.పి పోస్టుకు ఎంపికైన కుమారి గుడెల్లి సృజన ను శుక్రవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఘనంగా సన్మానించారు. రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-1 ఉపరితల గని నందు జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుడెల్లి రాజేశం, రాణి దంపతుల కుమార్తె సృజనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సృజనను స్ఫూర్తిగా తీసుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కుమారి సృజన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం కేవలం గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారానే సాధ్యమవుతుందని, అందుకు తగిన ప్రణాళిక ప్రకారం చదివి ముందుకెళ్లాలని, ఒక లక్ష్యం ఉన్నప్పుడు దానికి తగిన విధంగా మన ప్రాధాన్యత ను నిర్ణయించుకోవాలని, అప్పుడే లక్ష్యసాధన సులభం అవుతుందని, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, ఏరియా సేవా సమితి సంయుక్త కార్యదర్శి బి.అరుణ తదితరులు ఉన్నారు.

## పతాంజలి వ్యవస్థాపకులను కలిసిన సింగరేణి సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రఖ్యాత యోగా గురువు, పతాంజలి ఆయుర్వేద్, పతాంజలి యోగ పీఠ్ సహ-వ్యవస్థాపకులు బాబా రామ్‌దేవ్ ను మర్యాదపూర్వకంగా సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు.

## బిడ్డా.. బాగున్నావా..!

**-మీరు చల్లంగా.. ఉండాలి**

**- ఏసిపి గజ్జి కృష్ణను ఆప్యాయంగా పలకరించిన మహిళలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బిడ్డా.. బాగున్నావా మీరు ఎక్కడ ఉన్నా చల్లంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం పెద్దలు,వృద్ధులు, మహిళలు పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ ను ఆప్యాయంగా పలకరించారు. గురువారం దసరా ఉత్సవాలలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ కు వచ్చిన ఏసీబీ గజ్జి కృష్ణ ను మండల వృద్ధులు ఆప్యాయంగా పలకరించారు. గతంలో కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మండల కేంద్రంలో చెంచు గిరిజనులకు నివాస గృహాలు చేపట్టి అప్పటి డిజిపి చేతుల మీదుగా చెంచు గిరిజనులకు గృహాలు అందజేసిన విషయం మండల ప్రజలందరికీ తెలిసిందే. అదేవిధంగా యువకులను ప్రోత్సహిస్తూ క్రీడా సామాగ్రి అందించి వారి సామర్థ్యం పెంపుదల కోసం క్రిడా పోటీలు నిర్వహించారు. గ్రామాలలో గుడుంబా నిషేధం కోసం మహిళా సంఘాలతో కలిసి గుడుంబా నిర్మూలన కార్యక్రమం చేపట్టి సంపూర్ణంగా నిషేధం కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కింది. మండల ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవారు. ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలందరికీ సుపరిచితుడు.ఆ క్రమములోనే బిడ్డ బాగున్నావా అంటూ మహిళ వృద్ధులు ఏసీపీకి కరచాలనం చేసి జమ్మి ఆకు అందించి ఆశీర్వదించారు. నేను ఎక్కడ ఉద్యోగం చేసిన మిమ్ములను శ్రీరాంపూర్ మండల ప్రజలను మరిచిపోలేనని, మీరు చూపించిన అభిమానం ఆప్యాయతలు నాకు ఎంతో సంతోషదాయకమని వారితో గుర్తు చేసుకున్నారు.



## చెడుపై మంచి గెలిచిన శుభదినం విజయదశమి

**- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**సూర్య మెట్‌పల్లి**

విజయదశమి అనేది చెడుపై మంచి గెలిచిన పర్వదినం, ధర్మం ఎప్పటికీ అధర్మంపై గెలుస్తుందని గుర్తుచేసే శుభ దినమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు అన్నారు. పట్టణ ంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ంలో విజయదశమి పర్వదినం సందర్భంగా శోభాయమానంగా నిర్వహిం చిన శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకు ంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు పాల్గొన్నారు. ప్రతి ఇంటిలో సిరిసం పదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శమీ పూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, ధార్మిక విశ్వాసాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు .నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్,కార్య నిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, గురుస్వామి మంత్రి అంజయ్య, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, సహయ కార్యదర్శి చిలమంతుల శివ,చెపురి రాము,పడిగెల నరేంధర్,కాటిపెల్లి అదిరెడ్డి, అవుట్ల లక్ష్మణ్,నోముల లక్ష్మరెడ్డి,జెడి సుమన్ ,అర్చకులు అశోక్ శర్మ,శుక్లాసాగర్ శర్మ,కోటగిరి గంగశ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది.ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొనడం జరిగింది.కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం, జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవితక్క నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితక్కకి, నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## వీరోచిత పోరాటాల జాడ అకాడ

**-ఆయుధాలతో ప్రదర్శన**

**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కందుల సంధ్యారాణి కర్రసాము**

**సూర్య-గోదావరిఖని:**



వీరోచిత పోరాటాల జాడ అకాడ అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ ఎవరు సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. విజయదశమి సందర్భంగా గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన అకాడ ప్రదర్శన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు స్థానిక హనుమాన్ నగర్ లో జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో నిర్వహించిన అకాడ ప్రదర్శన పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 40 సంవత్సరాలుగా అకాడ వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అకాడ సంప్రదాయ పోరాట కళలను పరిరక్షిస్తూ, కొత్త తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. కళ్ళు తిప్పుకొనివ్వకుండా వస్తాద్ మచ్చ శంకర్ చేసిన సాహస విన్యాసాలు అందరినీ ఆకర్షింపజేసింది. ఈ అకాడ ప్రదర్శనలో భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని కర్రసాము చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రాచీన యుద్ధ కళలు కేవలం సంప్రదాయంగా కాకుండా, మహిళల ఆత్మరక్షణకు, సమాజంలో ధైర్యం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ అకాడలో ప్రదర్శనతో పాటు, ఆసక్తి ఉన్నవారికి యుద్ధకళల శిక్షణ అందించడం గొప్ప విషయం అన్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా, వారి ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాకులు మహిళలకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇంకా ఈ ప్రదర్శనలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్యలతో పాటు సుమారు 70 మంది మహిళలు, పిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం మున్సిపల్ కార్యాలయం లో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీనగర్ లోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలి అన్నారు. శాంతియుత మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, అనుమల బాబురావు, ఉట్ల వరప్రసాద్, పల్ల సురేష్, టికే ప్రభాకర్, న్యాతరి శ్యామ్ సుందర్, కాసర్ల రాజమౌళి, టీకే ప్రభాకర్. వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ మెగా లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో దసరా పర్వదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని వారి సహకారంతో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో 1000 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్కీ డ్రా లో బూరుగు సుమలత, చెలువూరి సరోజన, గుండా లావణ్య, రాపెల్లి రాధ, కేశెట్టి ఇందిరా, వుయ్యాల కనకమ్మ లు విజేతలుగా నిలిచారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక. గ్రామ మహిళలందరిని ఒకచోట చేర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం క్లబ్ గర్వకారణం. సమాజంలో మహిళలకు ఉత్సాహం కలిగించే కార్యక్రమాలను లయన్స్ క్లబ్ తరచుగా కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు. మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడపడుచులకు గౌరవం, ఆనందం కలిగించడం ప్రశంసనీయమని అన్నారు.క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ముందుంటుంది. మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఈ బతుకమ్మ ఉత్సవం నిలిచిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలర్స్ సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరగా గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పెద్దలు, లయన్స్ సభ్యులు, మహిళలు భారీగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేసిన తర్వాత అందరూ కలిసి జమ్మి వద్దకు బయలుదేరి ఈ వేడుకలు విజయవంతం చేశారు.

## అన్నాసాగర్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో

**( 100సంవత్సరాల ) శతాబ్ది ఉత్సవాలు...!**

**- గడపలోనే మన కులం గడప దాటితే భారతీయులం..!**

**- ఆర్ ఎస్ ఎస్ జిల్లా ప్రచారక్ ప్రకాష్ జి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ స్వయం సేవక్ స్థాపన జరిగి వంద సంవత్సరాల కాలంగా నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ శత జయంతి ఉత్సవాలను ఎల్లారెడ్డి ఖండా అన్నాసాగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ కామారెడ్డి జిల్లా ప్రచారక్ ప్రకాష్ జి మాట్లాడుతూ యువతకు,రాష్ట్రీయ స్వయంసేవక్ చేసిన కార్యక్రమాలు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మార్గనిర్దేశం చేశారు, అన్నాసాగర్ గ్రామంలో 22 మంది స్వయం సేవకులును అభినందించారు, గర్వించదగ్గ విషయమని అయన కొనియాడారు ఆర్ఎస్ఎస్ యొక్క 100 సంవత్సరాల వేడుకను అన్న సాగర్ గ్రామంలో జరుపుకోవడం గర్వకారణంగా ఉందని గ్రామ యువకులు స్వయంసేవక్ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ,గ్రామ యువకులు పాల్గొన్నారు

## సాయిబాబా పుణ్యతిథి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్..**

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంతో పాటు మెట్టుపల్లి లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా ఆయా ఆలయాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కొంతం రాజం,మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,ఆయా మున్సిపల్ లకు చెందిన మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వివిధ హోదాలో ఉన్న నాయకులు హాజరయ్యారు.